

www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శనివారం | 31 | అక్టోబర్ | 2026 | పేజీలు: 08

సేవ్ వాటర్ సేవ్ పవర్

వరి వద్దు ఆరుతడి మేలు

పశుగ్రాసం కొరత ఉండొద్దు

ఎమ్మెల్యే బిఎల్ఆర్

నల్గొండ, అక్షిత ప్రతినిధి : ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులందరి సమిష్టి కృషితో ఎల్ నినో పరిస్థితులను ఎదుర్కొందామని మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నల్గొండ జిల్లా, మిర్యాలగూడలోని కళావేదికలో ఎల్ నినో ప్రభావం- తీసుకోవాల్సిన చర్యలపై ఏర్పాటు చేసిన నియోజక వర్గస్థాయి అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎల్ నినో తీవ్ర ప్రభావం చూపిస్తున్న దృష్ట్యా రాబోయే రోజుల్లో మనుషులు, పశువులను రక్షించుకోవాల్సిన అవసరం ఉందని, వ్యవసాయం, నీటి పారుదల, తాగునీరు, విద్యుత్ రంగాలలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ఇందుకుగాను అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులందరూ గ్రామాలకు వెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. మిర్యాలగూడ నియోజక వర్గ పరిధిలోని 198 గ్రామ పంచాయతీలు, 48 మున్సిపల్ వార్డుల్లో ఎల్ నినో ప్రభావంపై విస్తృతంగా తెలియజేసి నీరు, విద్యుత్తు, భూగర్భ జలాలు పొదుపుగా వాడేలా చూడాలన్నారు. ఎల్ నినో తీవ్రం కాకముందే జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తే రాబోయే కాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉంటారని అన్నారు. నాగార్జునసాగర్ నుండి నీరు ఇచ్చే అవకాశం లేనందున రైతులు ..మిగతా 2లో

అసైన్డ్ భూమికి ఆస్తి పన్ను?



పేదల భూమికి కంపెనీ పేరిట పన్ను!

ఎస్ఎస్ఆర్ కాంక్రీట్‌కు పీటిన్ నంబరు ఎలా?

అసైన్డ్ భూమిపై ఆస్తిపన్ను అసెస్‌మెంట్ ఎలా చేశారు?

జిహెచ్ఎంసి అధికారులే సమాధానం చెప్పాలి!

నిబంధనలు ఉల్లంఘించిన అధికారిపై చర్యలు ఎప్పుడు?

అవినీతి అధికారిపై డిప్యూటీ కమిషనర్ చర్యలు ఎప్పుడు?

సమాధానం చెప్పాలని పట్టణవాసుల డిమాండ్

పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి : ప్రభుత్వం పేదలకు కేటాయించిన అసైన్డ్ భూమి వ్యవహారంలో మరో కీలక ప్రశ్న తెరపైకి వచ్చింది. భూమి అసైనీ పేరు మీద ఉండగా, ఆ భూమిని లీజుకు తీసుకున్న ఎస్ఎస్ఆర్ కాంక్రీట్ సంస్థ పేరు మీద ఇంటి నంబరు, ఆస్తిపన్ను రికార్డులు ఎలా నమోదయ్యాయి? అసలు ఏ ప్రాతిపదికన ఇంటి నంబరు కేటాయించారు? ఏ నిబంధన, ఏ ప్రభుత్వ ఉత్తర్వు, ఏ అధికారిక అనుమతి ఆధారంగా ఈ ప్రక్రియ చేపట్టారు? భూమి స్వరూపాన్ని ..మిగతా 2లో

రోల్ మోడల్‌గా ఏదులాపురం

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఏదులాపురం మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసిన మంత్రి

ఖమ్మం /అక్షిత బ్యూరో : ఏడులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్ సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ఏడులాపురం మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఇందులో భాగంగా ఏడులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 6 వ వార్డు సింగరేణి కాలనీ వద్ద రూ. 496 లక్షల అంచనా వ్యయంతో 46 అంతర్గత సి.సి. రోడ్ల నిర్మాణ పనులకు, రూ. 250 లక్షల అంచనా వ్యయంతో ప్రకాశ్ నగర్ బ్రిడ్జి నుండి కోదాడ ఆర్ అండ్ బి ..మిగతా 2లో

రూ.68.60 లక్షలతో

రెడ్డిఘనపూర్ ప్రగతి

ప్రతి పల్లెకు ప్రగతి ఫలాలు

ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు, అక్షిత ప్రతినిధి : బషీరాబాద్ మండలం రెడ్డి ఘనపూర్ గ్రామంలో రూ. 68.60 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ వాడలో రూ. 10 లక్షలతో సైడ్ డ్రైన్, సీసీ రోడ్డు, రూ. 10 లక్షలతో మహిళా సంఘం భవనం, రూ. 13.60 లక్షలతో పాఠశాలల ప్రహరీ గోడ, రూ. 9 లక్షలతో రైతులకు ఫార్మేషన్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన ..మిగతా 2లో

రూ.68.60 లక్షలతో రెడ్డిఘనపూర్ ప్రగతి

మొదటి పేజీ తరువాయి...

చేశారు. అలాగే రూ.6 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.అనంతరం కుర్వ విజయలక్ష్మి రాములు నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి, 444 స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోల్ మోడల్‌గా ఏదులాపురం

మొదటి పేజీ తరువాయి...

రోడ్డు వయా కోటనారాయణపురం ఇందిరమ్మ కాలనీ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ రోడ్లతో సాయి ప్రభాత్ నగర్ వన్ అండ్ టూ టెంపుల్ సిటీ అభయ టౌన్‌షిప్, సింగరేణి కాలనీ, గుర్రాలపాడు తండా, ఇందిరమ్మ కాలనీ, కోట నారాయణపురం సూర్యా నగర్ చంద్ర నగర్ చిన్న తండా కె.ఎల్.ఆర్.నగర్ బృందావనం గోకుల కృష్ణ నగర్ తాశిల్లీ తండా లక్ష్మీ గాయత్రి నగర్ నందన వనం ఏదులాపురం ఆదిత్య టౌన్‌షిప్ గుర్రాలపాడు ఆర్.టి.సి. కాలనీ శ్రీవారి నగర్, సత్య సంకల్ప కాలనీ, షాబాద్ మాసరెడ్డి నగర్ వరంగల్ క్రాస్ రోడ్ కోదాడ క్రాస్ రోడ్ తదితర ప్రాంతాల ప్రజలందరూ నిరంతరం రాకపోకలు సాగిస్తారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత 6, 7, 8 డివిజన్లలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ. 79 కోట్ల 79 లక్షల రూపాయలతో శంకుస్థాపనలు చేసుకున్నామని కొన్ని పూర్తయ్యాయని మరికొన్ని వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీని ఎన్నికల ముందు నుంచి కూడా అభివృద్ధి చేస్తూ రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్ మున్సిపాలిటీగా తీసుకొస్తామని ఇచ్చిన మాటి ప్రకారం ఎన్నికల దగ్గర నుంచి ఇప్పటివరకు సుమారు రూ. 100 కోట్లకు పైగా నిధులు తీసుకొచ్చామని తెలిపారు.హా

మున్సిపాలిటీలో 8 నుంచి 11 గ్రామ పంచాయతీలు కలిసి ఉన్నందున అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఈ విశాలమైన మున్సిపాలిటీని తీర్చిదిద్దాలనే తపనతో ముఖ్యమంత్రి ఏది కాదనకుండా సహకరిస్తున్నారని అన్నారు. కేవలం రోడ్లు, డ్రైన్లే కాకుండా తాగునీరు సమస్యను, విద్యుత్ సమస్యలను హైటెన్షన్ లైన్ల తొలగింపు తదితరాలను పరిష్కరించామని తెలిపారు.హారాష్ట్రవ్యాప్తంగా పేదవాళ్లకు అండదండగా ఉంటూ, భద్రత, భరోసా కల్పిస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు.హాఇందులో భాగంగానే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్.టి.సి. బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, కొత్త రేషన్ కార్డులు, పేదవాళ్ళు తినడానికి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే కార్యక్రమంలో భాగంగా గడిచిన 33 నెలల్లో రూ. 73 వేల కోట్లు సున్నా వడ్డీనిచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు.పేదోడి కల ఇందిరమ్మ ఇల్లు అన్నట్లుగా, పేదవాడు చనిపోయేలోపు సొంత స్థలంలో ఇల్లు కట్టుకోవాలనే కోరికను నెరవేర్చడానికి తెలంగాణ ప్రభుత్వం అప్పుల్లో ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు.హామొదటి విడత రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్లు, రెండో విడత 2.5 లక్షల ఇళ్లు, హైదరాబాదులో లక్ష ఇళ్లు, మొత్తంగా 8 లక్షల ఇళ్లకు 40 వేల కోట్ల రూపాయలు పేదింటి ఆడబిడ్డకు ఇల్లు కట్టుకోవడానికి ఇస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు కులం, మతం, పార్టీ అనకుండా కేవలం పేదవాడై ఉంటే చాలు అనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం అమలు జరుగుతోందని మంత్రి స్పష్టం చేశారు.

ఏదులాపురం మునిసిపాలిటీకి ఇప్పటికే రూ. 100 కోట్లు ఖర్చు పెట్టామని, రాబోయే రోజుల్లో మరో రూ. 100 నుండి 150 కోట్లు ఖర్చు పెట్టి ప్రతి డొంకను, ప్రతి రోడ్డును సిమెంట్ రోడ్డుగా మారుస్తామన్నారు.

ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ కేవలం వారం రోజుల్లోనే రూ. 30 కోట్ల విలువైన శంకుస్థాపనలు ఏదులాపురం మునిసిపాలిటీలో జరిగాయన్నారు. అభివృద్ధి పనులు అత్యంత వేగంగా కొనసాగుతున్నాయన్నారు.హాఅన్ని ఏరియాలలోనూ ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేలా సమగ్ర అభివృద్ధి జరుగుతోందని అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు పనుల పూర్తికి ఇంజనీరింగ్ అధికారులను డెప్యుటేషన్ పై తెప్పించడం జరిగిందని, త్వరలోనే ఈ పనులన్నీ పూర్తిగా వేగవంతం చేసి పూర్తి చేస్తామని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ కౌన్సిలర్లు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సేవ్ వాటర్ సేవ్ పవర్

మొదటి పేజీ తరువాయి...

అప్రమత్తంగా ఉండి యాసంగిలో వరి పంట వేయవద్దని, ఆరుతడి పంటలు వేయాలని కోరారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తాగునీటి సమస్య రాకుండా చూడాలని, పశుగ్రాశం కొరత రాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు తమ వద్ద ఉన్న పశుగ్రాసాన్ని డబ్బుల కోసం ఇతరులకు అమ్మకుండా జాగ్రత్తగా ఉంచుకోవాలని, రాబోయే రోజుల్లో పశుగ్రాసం కొరత రాకుండా ఆదుకుంటుందని, విబిజి రాంజీ కింద వాన నీటి సంరక్షణ కార్యక్రమాలు చేపట్టాలని, ఇంకుడు గుంతలు ,ఊట కుంటలు ఏర్పాటు చేయాలన్నారు. బస్టాండ్లు, జనసమ్మర్ధం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో తాగునీటి సమస్య రాకుండా చూడాలని, వచ్చే జనవరి నుండి బిఎల్ఆర్ ఫౌండేషన్ ద్వారా తన 12 నెలల జీతంతో ప్రజలకు తాగునీటితో పాటు, పెరుగన్నం ఏర్పాటు చేస్తానని తెలిపారు. సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాలలోనే ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకొని వారికి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. దామరచర్ల పెద్ద చెరువును మూసి నీటితో నింపాలని జిల్లా కలెక్టర్ తో కోరారు. శాసన మండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ నీరు, విద్యుత్తు పొదుపుగా వాడాలని, యాసంగిలో వరి వేయవద్దని, పంటల మార్పిడి పాటించాలని, జొన్నలు, పెసర్లు, మినుములు వంటి పంటలు వేసుకోవాలని, వి.బి.జి రాంజీ కింద ఫీడర్

ఛానళ్లు చేపట్టాలని, అలాగే నీటి నిలువ కట్టడాలు చేపట్టాలని, విద్యుత్ పొదుపుగా వాడుకోవాలని, ఈ అన్ని విషయాలపై సర్పంచులు గ్రామాలలో అవగాహన కల్పించాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎల్ నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు గ్రామస్థాయి వరకు మంచి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. సర్పంచులు, గ్రామ కార్యదర్శులు గ్రామాలలో నీటి వనరులను ఆడిట్ చేయాలని, గ్రామాలలో ఏ వనరులు ఉన్నాయి? ఎన్ని రోజులు నీళ్లు వస్తాయో విశ్లేషించాలని, నీటి లీకేజీలు లేకుండా, నీరు వృధా కాకుండా చూడాలని, నీటివనరులను కాపాడుకోవాలని, వివిజి రాంజీ కింద ఇంకా ప్రారంభం కాని పనులన్నింటిని వెంటనే ప్రారంభించాలని, నీటి నిలువ కట్టడాలు, కూలీలు ఎక్కువగా అవసరమయ్యే పనులు చేపట్టాలని, గ్రామాలలోని ప్రజలందరికీ సాధ్యమైనంత వరకు పని కల్పించాలని, రైతు వేదికలలో ప్రతి మంగళ వారం రైతు నేస్తం కార్యక్రమాన్ని ,శుక్రవారం రైతుల అవగాహన సదస్సులను నిర్వహించడం జరుగుతున్నదని, వాటిని ఉపయోగించుకోవాలని, డిమాండ్ ఉన్న పంటలే సాగు చేయాలని, మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, డిమాండ్ ఉన్న పంటలకే మంచి ధర వస్తుందని, తక్కువనిడివి పంటలను ,డిమాండ్ ఉన్న పంటలు వేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు నీటి పొదుపు సూత్రాలు పాటించాలని, నీటిని వృధా చేయవద్దని, ఇంటి పై పడ్డ ప్రతి వర్షం నీటిని నీటి నిల్వ కట్టడాలు, సోక్ పిట్లు ,వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ కు మళ్లించాలని, విద్యుత్తును పొదుపు చేయాలని,ఎల్ నినో పరిస్థితులు,దాని ప్రభావం, తదనంతర పరిస్థితులపై వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని ,సర్పంచులు, అధికారులు, గ్రామ కార్యదర్శులు గ్రామస్థాయి నుండి మొదలుకొని జిల్లా స్థాయి వరకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఎల్ నినో ,దాని ప్రభావం ప్రత్యామ్నాయ చర్యలు, తీసుకోవాల్సిన కార్యక్రమాలపై వివరించారు. వ్యవసాయ, భూగర్భ జలాలు, ఉద్యాన, తాగునీటి గ్రామీణాభివృద్ధి తదితర శాఖల అధికారులు ఎల్ నినో నేపథ్యంలో వారి శాఖల ద్వారా రానున్న రోజుల్లో అమలు చేసే కార్యక్రమాలపై వివరించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష, జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు.

అసైన్డ్ భూమికి ఆస్తి పన్ను ?

మొదటి పేజీ తరువాయి...

నిర్ధారించారా? అసైన్డ్ భూములపై వర్తించే చట్ట నిబంధనలను పరిశీలించారా?

ఇంటి నంబరు కేటాయింపులో పారదర్శకత ఎక్కడ?అధికారిక ఫైలు ఏమి చెబుతోంది?

పటాన్‌చెరు మండలం పాటి గ్రామం సర్వే నంబర్ 269లోని 38 గుంటల భూమికి సంబంధించిన పత్రాలు ఇప్పుడు ఈ ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. పటాన్‌చెరు తహసీల్దార్ కార్యాలయం 18-09-2026 తేదీతో జారీ చేసినట్లు ఉన్న ఫారం-1, ఫారం-2 నోటీసుల్లో ఈ భూమిని అసైన్డ్ భూమిగా పేర్కొన్నారు. అసైనీ దుర్గ గోపాలకృష్ణ నుంచి ఎస్ఎస్ఆర్ రెడీమిక్స్ ప్లాంట్‌కు భూమి లీజుకు వెళ్లినట్లు, సంస్థ భూమిని వినియోగిస్తున్నట్లు నోటీసుల్లో ప్రస్తావించారు.ఇదే వ్యవహారానికి సంబంధించిన ఆస్తిపన్ను రసీదులో ఇంటి నంబరు.. యజమాని పేరుగా ఎస్ఎస్ఆర్ కాంక్రీట్ నమోదు అయినట్లు కనిపిస్తోంది.ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతోంది. భూమిని అసైన్ చేసిన వ్యక్తి ఒకరు.. భూమిని లీజుకు తీసుకున్న సంస్థ మరొకటి.. మరి ఇంటి నంబరు, ఆస్తిపన్ను అసెస్‌మెంట్ ఎవరి హక్కులు, ఏ పత్రాల ఆధారంగా నమోదు చేశారు? అసైనీ పేరు మీద భూమి ఉండగా, లీజుదారుడి పేరుతో ఆస్తి రికార్డులు నమోదు చేయడానికి అధికారులకు ఏ ఆధారాలు లభించాయి.ఈ ప్రశ్నలకు సమాధానాలు ఊహాగానాల్లో కాదు.. జిహెచ్ఎంసి అధికారిక ఫైలులో ఉండాలి.

అసైన్డ్ భూమి.. లీజుదారుడికి ఇంటి నంబరు!

తెలంగాణ అసైన్డ్ భూముల బదిలీ నిషేధ చట్టం, 1977లోని సెక్షన్ 3 ప్రకారం, చట్ట పరిధిలోకి వచ్చే అసైన్డ్ భూముల బదిలీపై నిషేధం ఉంది. ఆ నిబంధనల్లో లీజు ద్వారా బదిలీ కూడా ప్రస్తావించబడింది. అయితే, ఈ భూమికి సంబంధించిన అసైన్‌మెంట్ ఉత్తర్వులు, వాటి షరతులు, వర్తించే చట్టపరమైన అంశాలను పరిశీలించిన తరువాతే నిర్దిష్టంగా నిర్ణయం తీసుకోవాలి. ఈ చట్టపరమైన నేపథ్యం ఉన్నప్పుడు సంబంధిత అధికారులు భూమి స్వరూపాన్ని, అసైనీ హక్కులను, లీజు పత్రాలను పరిశీలించారా లేదా అన్నది అత్యంత కీలకం.ఆస్తిపన్ను విధించడం ఒక పరిపాలనా ప్రక్రియ. భూమిపై యాజమాన్య హక్కు నిర్ధారించడం మరో అంశం. ఇంటి నంబరు కేటాయించినంత మాత్రాన భూమిపై చట్టబద్ధమైన యాజమాన్య హక్కు ఏర్పడదు. అయినప్పటికీ, అసైన్డ్ భూమిగా రెవెన్యూ శాఖ పేర్కొన్న స్థలానికి సంబంధించిన ఆస్తి రికార్డులు ఏ ఆధారాలతో సృష్టించబడ్డాయో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. ఇంటి నంబరు కేటాయింపు ప్రక్రియలో భూమి అసైన్డ్ భూమి అనే అంశాన్ని పరిగణనలోకి తీసుకున్నారా? తీసుకుంటే ఏ నిర్ణయం తీసుకున్నారు? తీసుకోకపోతే ఎందుకు తీసుకోలేదు?

ఇంటి నెంబర్ జారీ చేసిన సంబంధిత అధికారి సమాధానం చెప్పాలి..

ఏ జీవో ఆధారంగా నంబరు ఇచ్చారు?

ఈ స్థలానికి ఇంటి నంబరు కేటాయించేందుకు ఏదైనా ప్రత్యేక ప్రభుత్వ ఉత్తర్వు (జీవో), వర్తించే నిబంధన లేదా అధికారిక మార్గదర్శకం ఆధారంగా తీసుకున్నారా? ఉంటే ఆ జీవో నంబరు, తేదీ, వర్తించే నిబంధనలను ప్రజలకు వెల్లడించాలి. లేక సాధారణ ఆస్తిపన్ను అసెస్‌మెంట్ ప్రక్రియలో భాగంగా ఇంటి నంబరు కేటాయించారా? అలా అయితే, ఆ ప్రక్రియలో భూమి స్వరూపాన్ని నిర్ధారించడానికి ఏ రికార్డులు పరిశీలించారు? భవన నిర్మాణ అనుమతి, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్, లీజు ఒప్పందం, రెవెన్యూ రికార్డులు పరిశీలించారా? జిహెచ్ఎంసి అధికారిక కొత్త ఆస్తిపన్ను అసెస్‌మెంట్ ప్రక్రియలో దరఖాస్తు వివరాలు, భవన అనుమతి, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ వంటి వివరాలు, క్షేత్రస్థాయి పరిశీలన, కొత్త పీటిన్ కేటాయింపు అంశాలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో కూడా సంబంధిత ప్రక్రియను ఏ విధంగా అమలు చేశారో అధికారులు స్పష్టం చేయాలి. అసైన్డ్ భూములకు ఇంటి నంబరు జారీ చేయడాన్ని పూర్తిగా నిషేధించే నిర్దిష్ట జీవో లేదా నిబంధన ఏదైనా ఉందని ప్రస్తుత పత్రాల ఆధారంగా జిహెచ్ఎంసి అధికారులే నిర్ధారించాలని పలువురు కోరుతున్నారు. కాబట్టి అటువంటి నిషేధం ఉంటే దాని ఆధారాన్ని, లేకపోతే నంబరు కేటాయింపునకు అనుసరించిన చట్టపరమైన ప్రాతిపదికను అధికారులు వెల్లడించాలని పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు.

"అసైన్డ్ భూమి... లీజుకు హక్కెవరిది?"

పేదలకు కేటాయించిన అసైన్డ్ భూమి ప్రైవేట్ కాంక్రీట్ ప్లాంట్ చేతికి ఎలా వెళ్లింది?

పాటి గ్రామంలో 38 గుంటల భూమిపై లీజు వివాదం

రూ.80 వేల నెలవారీ అద్దె

ఏటా 10 శాతం పెంపు నిబంధన

తహసీల్దార్ నోటీసులతో వెలుగులోకి వచ్చిన వ్యవహారం

అధికారుల విచారణ ఎక్కడి వరకు?

...మిగతా 2లో

అక్షిత 26 Oct 2026 - Page 1

అసైనీ పేరు ఎక్కడ? లీజుదారుడి పేరు ఎలా?

ఈ వ్యవహారంలో ప్రధానంగా తేలాల్సిన మరో అంశం ఆస్తి రికార్డులో యజమాని పేరు నమోదు చేసే విధానం.భూమి అసైనీకి కేటాయించబడినట్లు రెవెన్యూ శాఖ నోటీసుల్లో ప్రస్తావించగా, ఆస్తిపన్ను రసీదులో ఎస్ఎస్ఆర్ కాంక్రీట్ పేరు కనిపిస్తోంది. ఈ రెండు రికార్డుల మధ్య ఉన్న సంబంధాన్ని అధికారులు స్పష్టంగా వివరించాలి. ఆస్తిపన్ను రికార్డులో ఎస్ఎస్ఆర్ కాంక్రీట్ పేరును ఏ హోదాలో నమోదు చేశారు? భూమి యజమానిగా నమోదు చేశారా, భవనం లేదా ఆస్తి వినియోగదారుగా నమోదు చేశారా, లేక పన్ను చెల్లింపుదారుగా మాత్రమే నమోదు చేశారా? ఆస్తి రిజిస్టర్‌లో ఉన్న పూర్తి వివరాలు ఏమిటి? ఈ వివరాలు తెలియకుండా, సంస్థ పేరుతో నంబరు కేటాయించడం చట్ట విరుద్ధం. రికార్డులో ఉన్న పేరుకు ఆధారమైన పత్రాలను వెల్లడించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

పుట్‌పాత్ ఆక్రమిస్తే చర్యలు తప్పవు...

రహదారులపై ఆక్రమణలకు పోలీసుల చెక్..

ట్రాఫిక్‌కు అడ్డంకులు సృష్టిస్తే కఠిన చర్యలు...

వ్యాపార సంస్థలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి...

ప్రొక్లెయిన్‌తో ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు....

కోదాడ అక్షిత ప్రతినిధి: కోదాడ పట్టణంలో ప్రధాన రహదారుల వెంబడి ఫుట్‌పాత్‌లను ఆక్రమించి డబ్బాలు, ప్రచార బోర్డులు, ఇతర వ్యాపార సంబంధిత ఏర్పాట్లు చేస్తూ ప్రజలకు, వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ

అంజిరెడ్డి హెచ్చరించారు. పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసులు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారి వెంబడి ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన డబ్బాలు, బోర్డులు, ఇతర ఆక్రమణలను ప్రొక్లెయిన్ సహాయంతో తొలగించారు. ఫుట్‌పాత్‌లు పాదచారులు సురక్షితంగా నడిచేందుకు ఏర్పాటు చేసినవని, వాటిని వ్యాపార అవసరాలకు వినియోగించడం వల్ల ప్రజలు రహదారిపైకి వచ్చి నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. రహదారులు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడం, ఇష్టానుసారంగా బోర్డులు ఏర్పాటు చేయడం, వాహనాల పార్కింగ్‌కు అడ్డంకులు సృష్టించడం వంటి చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. పట్టణంలోని అన్ని వాణిజ్య, వ్యాపార సంస్థల యజమానులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, దుకాణాల ముందు ఫుట్‌పాత్‌లను ఆక్రమించకుండా చూడాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వ్యాపారులు పోలీసులకు సహకరించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించి ప్రజారవాణాకు, పాదచారుల రాకపోకలకు ఆటంకం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ గురువారెడ్డి, మోహన్ రావు వెంకటరెడ్డి గ్రబు నాయక్ మున్సిపల్ టౌన్ ప్లాన్ ఆఫీసర్ ప్రశాంత్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే ఆదేశాలతో దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం

పేరుకుపోయిన చెత్త తొలగింపు..

పరిసరాల పరిశుభ్రతకు చర్యలు

తాండూరు అక్షిత ప్రతినిధి: తాండూరు పట్టణంలో ప్రతి మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజా బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పోట్లి మహారాజ్ కాంప్లెక్స్ ముందు, గాంధీనగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రం పక్కన చాలాకాలంగా పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని ఎమ్మెల్యే గమనించారు. స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచు కుని వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, సంబంధిత మున్సిపల్ అధికారులతో మాట్లాడి ఆయా ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను తక్షణమే తొలగించాలని, ఆదేశించారు. అంతేకాకుండా పరిసరాల్లో పరిశుభ్రతను కాపా డేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, సూచించారు.

ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్పందించిన మున్సిపల్ సిబ్బంది, వెంటనే రంగంలోకి దిగి పోట్లి మహారాజ్ కాంప్లెక్స్ ముందు, గాంధీనగర్ అంగన్ వాడీ కేంద్రం సమీపంలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని పూర్తిగా తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. దీంతో చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న పారి శుద్ధ్య సమస్యకు పరిష్కారం లభించింది.

చెత్త పేరుకుపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికులకు ఈ చర్యలతో ఉప శమనం కలిగింది. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకో వడంపై కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి, మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజా బాల్‌రెడ్డికి, సంబంధిత మున్సిపల్ సిబ్బందికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు చెత్త తొలగింపు, పరిసరాల పరిశుభ్రత చర్యలు చేపట్టాలని, స్థానికులు కోరుతున్నారు.

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి

చౌటుప్పల్ /అక్షిత న్యూస్: రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య తెలిపారు. చౌటుప్పల్ మండలంలోని మల్కాపురం, ఎనగంటి తండా, అల్లాపురం, పీపల్ పహాడ్, దేవులమ్మ నాగారం, దామెర ఐకెపి సెంటర్లను మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఈడుదుల మస్తాన్ బాబు లు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి తరలించాలని, రైతులకు సకాలంలో ధాన్యం డబ్బులు వచ్చేలా చూడాలని తెలిపారు. రైతులకు వర్షం వచ్చే టైంలో పట్టాలను అందించాలని తెలియజేశారు. రైతులందరూ ధాన్యాన్ని ఎండబెట్టి తూర్పాల పట్టి శుభ్రం చేయాలని సూచించారు. 17% తేమ ఉండేలా చూసుకోవాలని తెలియజేశారు. రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత అధికారులు స్పందించి పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉప సర్పంచ్ లు, మార్కెటింగ్ డైరెక్టర్లు సింగిల్ విండో డైరెక్టర్లు, మండల సమాఖ్య అధ్యక్షురాలు అలివేలు, కోశాధికారి సుమలత, ఏపీఎం యాదయ్య,సీసీలు నరసింహ,కల్పన, గ్రామాల పాలకవర్గం సభ్యులు, మహిళా సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ఓటు హక్కు పరిరక్షణ కోసం చలో ఢిల్లీ

అనంతుల రమేశ్ డీసీసీ అధికార ప్రతినిధి

కరీంనగర్ అక్షిత బ్యూరో: ఓటు చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో రాహుల్ గాంధీ చేపట్టిన నిరసన కార్యక్రమానికి మద్దతుగా నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరీంనగర్ డీసీసీ అధికార ప్రతినిధి అనంతుల రమేష్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

“”ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యం”” ప్రజాస్వామ్య పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఓటు హక్కు పరిరక్షణకు సంఘీభావం తెలపాలి

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ఆ హక్కు పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ గొంతును వినిపించాలని అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన ఈ కార్యక్రమానికి సంఘీభావంగా కరీంనగర్ జిల్లా నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో ఢిల్లీకి తరలివచ్చి చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అనంతుల రమేష్ విజ్ఞప్తి చేశారు

స్వచ్ఛత మన బాధ్యత-శ్రమదానం మన కర్తవ్యం

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాన్ష్ యాదవ్

యాదాద్రి భువనగిరి/అక్షిత బ్యూరో: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని చెరువు కట్టపైన శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ పాల్గొని స్వయంగా శ్రమదానం చేశారు. కట్టపైన పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టి, చెత్తాచెదారాన్ని తొలగిస్తూ పరిసరాల పరిశుభ్రతకు తమ వంతు కృషి చేశారు. ప్రజలకు పరిశుభ్రత, వ్యక్తిగత బాధ్యత, సామాజిక సేవ యొక్క ప్రాధాన్యతను తెలియజేశారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహిస్తున్న సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా కేవలం పోలీసు సేవలకే పరిమితం కాకుండా, సమాజహితం, ప్రజా సంక్షేమం, సామాజిక బాధ్యత వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
శనివారం | 31| అక్టోబర్| 2026

పట్టభద్రుల ఓటరు నమోదుకు చివరి తేదీ నవంబర్ 6

ఆన్‌లైన్ అండ్ ఆఫ్‌లైన్‌లో ఫారం-18 దరఖాస్తుల స్వీకరణ

సూర్యాపేట, అక్షిత బ్యూరో : శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేందుకు నవంబర్ 6 చివరి తేదీ అని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.అర్హులైన పట్టభద్రులు నిర్ణీత గడువులోగా ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.రానున్న శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చేపడుతున్నట్లు వెల్లడించారు.

మూడేళ్ల క్రితం డిగ్రీ పూర్తి చేసిన వారు మాత్రమే అర్హులు....

2026 నవంబర్ 1వ తేదీని అర్హత తేదీగా పరిగణిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.2023 అక్టోబర్ 31 నాటికి గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ పూర్తి చేసిన వారు పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. ఇందుకోసం ఫారం-18 సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు.పట్టభద్రులు తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆఫ్‌లైన్‌లో ఫారం-18ను విద్యార్హత ధ్రువపత్రాలతో జతచేసి సంబంధిత సహాయ ఎన్నికల నమోదు అధికారి, నియమిత అధికారి కార్యాలయాల్లో అందజేయవచ్చన్నారు. పోస్టు ద్వారా కూడా దరఖాస్తులు పంపే అవకాశం ఉందని వివరించారు.

ఆన్‌లైన్,ఆఫ్‌లైన్ ఏ విధానంలో దరఖాస్తు చేసినా విద్యార్హత ధ్రువపత్రాలు,ఇతర అవసరమైన పత్రాలు తప్పనిసరిగా సమర్పించాలని స్పష్టం చేశారు. జిల్లాలో అర్హత కలిగిన పట్టభద్రులెవరూ ఓటరు నమోదుకు దూరం కావొద్దని కలెక్టర్ కోరారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు,పట్టభద్రుల సంఘాలు, విద్యా సంస్థలు,ఉద్యోగ సంఘాలు,ప్రజా ప్రతినిధులు ఓటరు నమోదుపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. దరఖాస్తులతో వచ్చిన విద్యార్హత ధ్రువపత్రాలను అధికారులు నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హమైన దరఖాస్తులను గడువులోగా పరిష్కరిస్తారని తెలిపారు.దరఖాస్తుల పరిశీలన, క్షేత్రస్థాయి ధ్రువీకరణ,పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు.ఓటరు నమోదు ప్రక్రియపై సందేహాలు, అభ్యంతరాలు,ఫిర్యాదులు ఉంటే సంబంధిత ఎన్నికల నమోదు అధికారి,సహాయ ఎన్నికల నమోదు అధికారి కార్యాలయాలను సంప్రదించాలని సూచించారు.

అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలని కలెక్టర్ కోరారు.

సీఐ డి సతీష్ రెడ్డిని సన్మానించిన కాసర్ల శ్రీనివాస్ రెడ్డి

చౌటుప్పల్ / అక్షిత న్యూస్: యాదాద్రి జిల్లా, చౌటుప్పల్ పట్టణ నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన సతీష్ రెడ్డి ని శుక్రవారం మున్సిపల్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి ఇప్ప వెంకటేష్, ఎర్రగోని లింగస్వామి యాదవ్, అధికార ప్రతినిధి చామకూర యాదయ్య, ఉపాధ్యక్షులు అంతటి విజయలక్ష్మి బాలరాజు గౌడ్, బండమీది మల్లేష్, ఎండి వాయిద్దీన్, వర్గాల వెంకట కుమార్ గౌడ్, సెక్రటరీలు గుండెబోయిన మణిత ఐలయ్య యాదవ్, ఎండి పరాజ్, మాదాని గోపాలు, బత్తుల రాజు, ఓర్సు రాజు, మట్టపల్లి యాదగిరి, దొమ్మాటి దయాకర్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి నివారణకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

తెలంగాణ ఉద్యమకారులకు అవకాశం కల్పించాలి

ప్రతి మండలంలో ఒక టీం బృందాలను ఏర్పాటు చేయాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు లకు విజ్ఞప్తి

తెలంగాణ ఉద్యమ కళాకారుడు మీసాల రామన్న

వనపర్తి అక్షిత ప్రతినిధి : ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో నీటి కొరత ఏర్పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో, ప్రజలకు నీటి సంరక్షణపై అవగాహన కల్పించే కార్యక్రమాల్లో తెలంగాణ ఉద్యమ కళాకారులకు అవకాశం కల్పించాలని, తెలంగాణ ఉద్యమ కళాకారుడు మీసాల రామన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాటలు, ఆటలు, జానపద కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యపరిచిన ఉద్యమ కళాకారులు, రాష్ట్ర సాధన కోసం తమ కలనే ఆ విధంగా మల్చుకొని పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారులు, నేడు ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలానికి ఒక తెలంగాణ ఉద్యమ కళాకారుల బృందాన్ని ఏర్పాటు చేసి, నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సాంస్కృతిక సారథి కళాకారులతో పాటు తెలంగాణ ఉద్యమ కళాకారులకు కూడా సముచిత ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కోరారు. ఉద్యమ కళాకారుల సేవలను గుర్తించి ఉపాధి అవకాశాలు కల్పించాలని మీసాల రామన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బాలల హక్కులు, భద్రతపై అవగాహన అవసరం

పోక్సో చట్టం--2012పై విద్యార్థులకు న్యాయ అవగాహన సదస్సు

రామన్నపేట అక్షిత ప్రతినిధి: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా వారి ఆదేశాల మేరకు రామన్నపేట మండల కేంద్రంలోని మదర్ థెరిసా హైస్కూల్‌లో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సురక్ష బచ్‌పన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బాలల హక్కులు,ౌాజూూ చట్టం--2012పై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష హాజరై మాట్లాడారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే తమ హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, బాలల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పోక్సో), గుడ్ టచ్--బ్యాడ్ టచ్, బాలల హక్కులు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, ఇంటర్నెట్, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించారు. ఆపద సమయంలో చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీస్ హెల్ప్‌లైన్ 112, ఉచిత న్యాయ సహాయం కోసం 15100 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

సోషల్ మీడియాను విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి, భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి ఉపయోగించుకోవాలని, అనవసర ఆకర్షణలకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడంతో పాటు మంచి పౌరులుగా ఎదిగి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్యానెల్ అడ్వకేట్ కునూరు శ్రీనివాస్, అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ సభ్యుడు కె. శ్రీశైలం, పారా లీగల్ వాలంటీర్ కె. యాదయ్య, పాఠశాల ప్రిన్సిపల్ మార్టిన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. బాలల హక్కుల పరిరక్షణ, భద్రతపై అవగాహన పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలకమని నిర్వాహకులు పేర్కొన్నారు.

యూత్ డిక్లరేషన్ హామీలను తక్షణమే అమలు చేయాలి

బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు క్రాంతి కుమార్ యాదవ్

కాజీపేట్, అక్షిత ప్రతినిధి : బీజేవైఎం హనుమకొండ జిల్లా అధ్యక్షులు పున్నం వేణు పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా యువ మోర్చా హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కాజీపేట మండల రెవెన్యూ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథి బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు క్రాంతి కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ యువతకు ఇచ్చిన యూత్ డిక్లరేషన్ హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి ఇంతకాలం గడుస్తున్నా యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

ప్రధానంగా ఎస్ సి ,ఎస్ టి , బీసీ విద్యార్థులకు ప్రకటించిన □10 లక్షల వడ్డీలేని రుణాలు, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు, ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు నెలకు □4,000 భృతి వంటి హామీలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి తెలంగాణ యువతకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో బీజేవైఎం ఆధ్వర్యంలో యువతను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీజేవైఎం మహబూబాద్ ఇంచార్జ్ తక్కల్లపల్లి నిఖిల్ రావు,బీజేవైఎం డిస్టిక్ సెక్రటరీ గడ్డం భరత్,62 డివిజన్ బిజెపి ప్రెసిడెంట్ మేకల శ్రావణ్ యాదవ్, 47 డివిజన్ బిజెపి ప్రెసిడెంట్ గంధసిరి శ్రీకాంత్, 47 డివిజన్ బీజేవైఎం ప్రెసిడెంట్ విష్ణు, బీజేవైఎం డిస్టిక్ సెక్రటరీ గడ్డం భరత్, బీజేవైఎం డిస్టిక్ ట్రెజరీ అంబటి మహేష్, బీజేవైఎం స్పోక్స్ పర్సన్ ప్రవీణ్‌లి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY

విద్యార్థులు చదువుతో పాటు కళలు, సంస్కృత కార్యక్రమాల్లో రాణించాలి

జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ అక్షిత బ్యూరో : మెదక్ జిల్లాలోని పి యం శ్రీ పాఠశాలల విద్యార్థులకు కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా స్థాయి ఆర్ట్ అండ్ కల్చర్ పోటీలు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా 31 పి యం శ్రీ పాఠశాలలకు చెందిన విద్యార్థులకుహోహోపాఠశాల స్థాయిలో ఈ పోటీలు నిర్వహించి అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో ఈ పోటీలు నిర్వహించడం జరిగింది. మొత్తం నాలుగు విభాగాలలో ఆర్ట్స్, డాన్స్,మ్యూజిక్,క్రాఫ్ట్ నిర్వహించిన ఈ పోటీలలో ఒక్కొక్క పాఠశాల నుండి ఒక్కొక్క విభాగంలో ఒక్కొక్క స్టూడెంట్ , గైడ్ టీచర్లు పాల్గొన్నారు. ఇందులో ప్రతి విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు మెమొంటో మరియు ప్రశంస పత్రాలు అందజేశారు. నాలుగు విభాగాలలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు ఒక గైడ్ టీచర్ తో పాటు హైదరాబాదులో నవంబర్ 4వ తారీఖు నాడు రాష్ట్రస్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనవలసి ఉంటుందన్నారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ..విద్యార్థులు చదువుతో పాటు కళల్లోనూ రాణించాలని ఆయన సూచించారు.విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు నృత్యం , సంగీతం ,వాయిద్య , సంగీతం ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో కళలు ,సాహిత్యం వైపు దృష్టి మళ్లించడానికి ఇది ఒక చక్కని కార్యక్రమం అని తెలిపారు.

విజేతలు ...

ఆర్ట్ లో తేజస్విని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ (శంకరంపేట ఆర్) డాన్స్ లో వైష్ణవి, 10 వ తరగతి, జడ్పీ స్కూల్ (కూసంగి,) సంగీతంలో హర్షవర్ధన్ 8వ తరగతి గురుకుల పాఠశాల (తూప్రాన్)క్రాఫ్ట్ గోవర్ధన్, పదవ తరగతి, (గోమారం) విజయదులుగా నిలిచారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు సీఎంఓ సుదర్శన్ మూర్తి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్ ,వివిధ అంశాలకు సంబంధించిన జడ్జిలు, నిర్వాహకులు పాల్గొనడం జరిగింది.

46.50 లక్షల వ్యయంతో జెట్టింగ్ మిషన్ ప్రారంభం

ఎల్లంపేట్ మున్సిపల్ లోని ప్రతి వార్డులో మెరుగైన సేవలు అందించడమే ధ్యేయం

మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీదేవి రమేష్

మేడ్చల్, అక్షిత ప్రతినిధి: ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో మెరుగైన సేవలు అందించాలన్నదే తమ సంకల్పం అని మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీదేవి రమేష్ తెలిపారు. ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించడంతో పాటు, మురుగునీటి కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించి, డ్రైనేజీ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు రూ.46.50 లక్షల వ్యయంతో నూతనంగా సమకూర్చిన జెట్టింగ్ మిషన్‌ను శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ లావుడ్యా శ్రీదేవి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడం, మురుగునీటి కాలువల్లో ఏర్పడే అడ్డంకులను తొలగించడం, ప్రజలకు ఎదురయ్యే డ్రైనేజీ సమస్యలను సకాలంలో పరిష్కరించడం కోసం ఈ జెట్టింగ్ మిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అత్యాధునిక యంత్రం అందుబాటులోకి రావడం వల్ల పారిశుద్ధ్య పనులు వేగవంతంగా, సమర్థవంతంగా నిర్వహించడానికి అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మేకల రజిత దేవేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, వివిధ వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం

అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి

కరీంనగర్ అక్షిత బ్యూరో: క్రీడలు విద్యార్థులకు మానసిక ఒత్తిడిని తగ్గించి ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. ఆల్ఫోర్స్ బాలికల జూనియర్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని, ఇందుకోసం వనరులు సైతం కల్పించి నిపుణులైన వ్యాయామ ఉపాధ్యాయలచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి క్రీడల పోటీలలో పాల్గొనేందుకు ప్రోత్సాహం అందించడం జరుగుతుందని చెప్పారు. అద్భుతమైన విజయాలు నమోదు చేస్తు, అత్యధిక సంఖ్యలో విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపికవ్వడం చాలా గొప్ప విషయమని వారు చెప్పారు. ఈ క్రమంలో కరీంనగర్ జిల్లాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించినటువంటి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి అండర్ 19 వివిధ పోటీలలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవ్వడం చాలా గొప్ప విషయమని వారు తెలిపారు. ఉషు ఖేలో ఇండియలో భాగంగా పెద్దపల్లిలో నిర్వహించిన ఎస్.జీ.ఎఫ్ రాష్ట్ర స్థాయి ఉషు పోటీలలో కళాశాలకు చెందిన కే.స్నీతిక 45 కిలోల విభాగంలో బంగారు పతకం కైవసం చేసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అంతే కాకుండా జమ్మూ కాశ్మీర్లో నిర్వహించబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనదని చెప్పారు. జిల్లా స్థాయి అండర్ 19-పోటీల విజేతలు , రాష్ట్ర స్థాయి పోటీలకు ఎస్.జీ.ఎఫ్ వాలీబాల్ ఎస్.చక్రిత, ఎస్.జీ.ఎఫ్ ఖో-ఖో ఏం. కార్తీక, ఎస్.జీ.ఎఫ్ టేబుల్ టెన్నిస్ ఏ.మనస్వి, ఎస్.జీ.ఎఫ్

హాకీ కే.స్నీతిక, వి.అక్షర, కె.సాక్షర , ఏ.ఆశ్రిత, ఎస్.జీ.ఎఫ్ భాస్కెట్ బాల్ రమ్యశ్రీ, లు ఎంపికైనట్లు తెలిపారు. విజేతలందరికీ పుష్పగుచ్చాలను అందజేసి రాష్ట్రస్థాయిలోనూ అద్భుత ప్రదర్శన కనబరచాలని మరియు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

నేరరహిత వరంగల్ డ్రగ్స్ రహిత సమాజమే మా లక్ష్యం

వరంగల్ సిపి ఎన్.శ్వేత

వరంగల్, అక్షిత బ్యూరో: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది.

ఇందులో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత ఆధ్వర్యంలో పోలీసు బృందాలు ఆటోనగర్, కరీమాబాద్, కాశిబుగ్గ, శంభునిపేట, శివనగర్, ఎల్.బి. నగర్ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుకు, సమాజ భద్రతకు తీవ్ర ముప్పు అని పేర్కొన్నారు. డ్రగ్స్ సరఫరా, విక్రయాలు, అక్రమ రవాణాకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యసనానికి గురైన వారికి చికిత్స, కౌన్సెలింగ్ అందించి సాధారణ జీవనంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

ఈ తనిఖీలో భాగంగా రౌడీషీటర్లు, పాత నేరస్థులు, డ్రగ్స్ కేసుల్లో ప్రమేయం ఉన్నవారు, అనుమానితులతో కలిపి మొత్తం 107 మందిని అదుపులోకి తీసుకొని డ్రగ్స్ పరీక్షలు చేయగా, వారిలో 29 మందికి పాజిటివ్ రిపోర్ట్ వచ్చిందని, వీరిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, తెలిపారు.

ఇకనుండి ఇదేవిదమైన ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, డ్రగ్స్ వినియోగం, విక్రయాలు లేదా ఇతర నేరాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే డయల్ 100,112కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని స్థానిక ప్రజలను కోరుతూ, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత వరంగల్ ఇంచార్జీ ఏసిపి నరసింహారావు మట్టేవాడ, ఇంతేజార్ గంజ్, మిల్స్ కాలనీ, మడికొండ, ఐటి కోర్ ఇన్స్పెక్టర్లు పోలీసు సిబ్బంది

రూరల్ సర్కిల్ సీఐ జి.మన్మథ కుమార్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

చౌటుప్పల్ / అక్షిత న్యూస్: యాదాద్రి జిల్లా, చౌటుప్పల్ రూరల్ సర్కిల్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన జి మన్మథ కుమార్ ను శుక్రవారం మున్సిపల్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి ఇప్ప వెంకటేష్, ఎర్రగోని లింగస్వామి యాదవ్, అధికార ప్రతినిధి చామకూర యాదయ్య, ఉపాధ్యక్షులు అంతటి విజయలక్ష్మి బాలరాజు గౌడ్, బండమీది మల్లేష్, ఎండి వాయిద్దీన్, వర్గాల వెంకట కుమార్ గౌడ్, సెక్రటరీలు గుండెబోయిన మణిత ఐలయ్య యాదవ్, ఎండి పరాజ్, మాదాని గోపాలు, బత్తుల రాజు, ఓర్సు రాజు, మట్టపల్లి యాదగిరి, దొమ్మాటి దయాకర్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

ఆదర్శ బాలికల వసతి గృహాన్ని సందర్శించిన ఎమ్మార్వో

ఆదర్శ హాస్టల్ విద్యార్థులకు ట్రంక్ బాక్సులు,టవల్స్ అందజేత...

విద్యార్థినీలు రానున్న వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి...

చౌటుప్పల్ ఎమ్మార్వో వీరాభాయి

చౌటుప్పల్/ అక్షిత న్యూస్: ఆదర్శ పాఠశాల,కళాశాలకు అనుబంధంగా ఉన్న హాస్టల్ లో ఉంటున్న బాలికలు ఇక్కడి వసతి సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి రానున్న వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని చౌటుప్పల్ ఎమ్మార్వో వీరబాయి తెలిపారు. శుక్రవారం చౌటుప్పల్ ఎమ్మార్వో వీరాబాయి లక్కారం గ్రామ పరిధిలోని ఆదర్శ పాఠశాల, కళాశాలకు అనుబంధంగా ఉన్న బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. హాస్టల్ కు రావలసిన నిత్యవసర సరుకులు వచ్చినది,రానిది హాస్టల్ వార్డెన్ ను అడిగి తెలుసుకున్నారు.హాస్టల్ స్టోర్ రూమ్ లోకి వెళ్లి సరుకుల నాణ్యతను పరిశీలించారు. మధ్యాహ్నం విద్యార్థులకు వండిన వంటకాలను ఎమ్మార్వో పరిశీలించారు.హాస్టల్ పరిశుభ్రతను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులను కలిసి మాట్లాడారు.అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చిన 50 ట్రంక్ బాక్సులు,50 టవల్స్ ను ఎమ్మార్వో వారి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో వీరాభాయి మాట్లాడుతూ... ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజన వసతి కల్పించాలని వార్డెన్ కు సూచించారు.హాస్టల్లో అన్ని వసతులు సంతృప్తికరంగా ఉన్నాయని,విద్యార్థులు ఇంత చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గత సంవత్సరం విద్యార్థుల మాదిరిగానే ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. 24 గంటలు హాస్టల్లోనే ఉంటూ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న హాస్టల్ వార్డెన్ మల్లికను ఎమ్మార్వో అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ మల్లిక, సిబ్బంది కోటేశ్వరి, సుకన్య, నాగేంద్ర,వసతి గృహ విద్యార్థినీలు పాల్గొన్నారు.

నవంబర్ 3న నిర్మల్‌లో బీజేపీ
మహా పాదయాత్ర

ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్, ఇండీ కూటమి వైఖరికి నిరసనగా భారీ కార్యక్రమం

ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్

హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

ఏర్పాట్లను వేగవంతం చేయాలని నాయకులకు సూచన...

నిర్మల్,అక్షిత ప్రతినిధి,అక్టోబర్ 30 : ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ)పై కాంగ్రెస్, ఇండీ కూటమి చేస్తున్న ప్రచారానికి వ్యతిరేకంగా నవంబర్ 3న నిర్మల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో మహా పాదయాత్ర నిర్వహించేందుకు సన్నాహాలు ముమ్మరమయ్యాయి. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ ముఖ్య అతిథిగా హాజరు కానుండటంతో పార్టీ శ్రేణులు ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాయి.

మహా పాదయాత్ర నిర్వహణలో భాగంగా శుక్రవారం బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హెలిప్యాడ్ ఏర్పాట్ల కోసం ప్రతిపాదిత స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, వేదిక, హెలిప్యాడ్ తదితర అంశాలపై పార్టీ నాయకులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. నవంబర్ 3న జరిగే మహా పాదయాత్రకు అవసరమైన ఏర్పాట్లను వేగవంతం చేయాలని సూచించారు. జాతీయ స్థాయి నాయకులు హాజరుకానున్న నేపథ్యంలో సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు.

మహా పాదయాత్రకు విస్తృత ఏర్పాట్లు

పాదయాత్రకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నాయకులతో చర్చించారు. హెలిప్యాడ్ ఏర్పాట్లతో పాటు ఇతర సదుపాయాలపై సంబంధిత నాయకులకు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో నిర్మల్‌లో నవంబర్ 3న జరగనున్న బీజేపీ కార్యక్రమంపై పార్టీ శ్రేణుల్లో ఏర్పాట్ల సందడి నెలకొంది.

ఈ స్థల పరిశీలనలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్, సీనియర్ నాయకులు అయ్యన్నగారి భూమయ్య, రమణారెడ్డి, సరికేల గంగన్న, శ్రీనివాస్, కౌన్సిలర్లు గంజి రాజు, శ్రీరామోజి నరేష్, జింక సురేందర్, ఈశ్వర్, కూన శశాంక్, సూరజ్ నాయక్, నాయకులు కందుల హరీష్, భరత్, సాయి తదితరులు పాల్గొన్నారు...

పట్టభద్రుల ఓటరు నమోదుపై ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులతో పైలెట్ రోహిత్ రెడ్డి సమావేశం

ఉపాధ్యాయుల సహకారంతో పట్టభద్రుల ఓటరు నమోదుకు కార్యాచరణ..

ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యా యులతో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి భేటీ..

తాండూరు అక్షిత ప్రతినిధి: తాండూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియను విస్తృతంగా చేపట్టే దిశగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. శుక్రవారం తాండూరు పట్టణంలో నిర్వహించిన ఈ సమావేశంలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రాముఖ్యత, అర్హతలు, నమోదు ప్రక్రియపై ఉపాధ్యాయులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ తాండూరు నియోజకవర్గ ఇన్‌చార్జి పంజుగుల శ్రీశైల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ముందుగా ఓటరుగా నమోదు చేసుకోవడం ఎంతో ముఖ్యమని వివరించారు. ముఖ్యంగా విద్యావంతులు, పట్టభద్రులు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని, సూచించారు.

ప్రైవేట్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల్లో పట్ట భద్రులైన వారు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, అలాగే తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తుల్లో అర్హత కలిగిన పట్టభద్రులకు కూడా ఓటరు నమోదు ప్రాముఖ్యతను తెలియ జేయాలని, కోరారు. అర్హులైన పట్టభద్రులెవరూ ఓటరు నమోదుకు దూరం కాకుండా ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, పేర్కొన్నారు.

విద్యారంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాధాన్యతను విద్యావంతులకు, యువతకు తెలియజేయడంలో ఉపాధ్యాయులు చొరవ చూపాలని, నాయకులు ఈ సందర్భంగా సూచించారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఉపాధ్యాయుల సహకారం అవసరమని, వివరించారు.

ఈ సమావేశంలో బీఆర్ఎస్వీ నాయకులతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అలాగే నేతాజీ గురుదేవ్ గురుకుల్, గంగోత్రి విద్యాలయ, సెయింట్ మార్క్స్ స్కూల్, సెయింట్ మార్క్స్ ఇంటర్నేషనల్ స్కూల్, సెయింట్ మేరీస్ స్కూల్, అక్షర కాన్సెప్ట్ స్కూల్‌కు చెందిన ఉపాధ్యాయులు హాజరై సమావేశంలో పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

సాగునీటి కాలువల్లో పూడిక, జమ్ము తొలగింపునకు ప్రాధాన్యత

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ ద్వారా ప్రతిరోజూ కనీసం 50 మంది కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు నిరంతర ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల అభివృద్ధికి దోహదపడే పనులను గుర్తించి ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.

శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, అదనపు కలెక్టర్ దేవ సహాయం, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ చిన్న ఓబులేసుతో కలిసి ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీవోలు, ఈసీలు, ఏపీఎంలు, వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లావ్యాప్తంగా ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన పనుల ఎంపిక, పనుల పురోగతి, కూలీలకు ఉపాధి కల్పన, గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై మండలాల వారీగా సమగ్రంగా చర్చించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ హెమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ....., నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని 460 గ్రామపంచాయతీల్లో ప్రతి గ్రామపంచాయతీకి రోజుకు 50 మంది కూలీలకు తగ్గకుండా ఉపాధి పనులు కల్పించేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. కూలీలకు పని కల్పించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, గ్రామాల వారీగా కూలీల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా పనులు ప్రారంభించాలని ఆదేశించారు.

జిల్లాలోని మైనర్, మేజర్ నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన కాలువల్లో పేరుకుపోయిన మట్టి, పూడికతో పాటు జమ్ము, ఇతర పిచ్చి మొక్కలను తొలగించే పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. కాలువలు శుభ్రంగా ఉంటే సాగునీరు సక్రమంగా ప్రవహించి చివరి ఆయకట్టు వరకు నీరు చేరేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. తద్వారా రైతులకు సాగునీటి ఇబ్బందులు తగ్గడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తి పెరుగుదలకు దోహదపడుతుందని తెలిపారు.

వ్యవసాయ, ఉద్యానవన శాఖలకు సంబంధించిన పనులతో పాటు గ్రామీణ ప్రజలకు నేరుగా ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలను కూడా గుర్తించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ముఖ్యంగా పొలాలకు వెళ్లే రహదారులను మరమ్మతులు చేసి రాకపోకలకు అనుకూలంగా తీర్చిదిద్దాలని తెలిపారు. వ్యవసాయ పనులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు.

అర్హత కలిగిన రైతుల పొలాల్లో ఫామ్ పాండ్స్ (వ్యవసాయ క్షేత్రాల్లో నీటి నిల్వ కుంటలు) ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఫామ్ పాండ్స్ ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు అవసరమైన సమయంలో పంటలకు నీటిని అందించుకునే అవకాశం ఉంటుందని, పశువుల అవసరాలకు కూడా నీరు ఉపయోగపడుతుందని వివరించారు. భూగర్భ జలాలపై ఒత్తిడి తగ్గించడంతో పాటు రైతులకు బహుళ ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు.

ఉపాధి హామీ పనుల ఎంపికలో కేవలం కూలీలకు పని కల్పించడమే కాకుండా, ఆ పనుల ద్వారా గ్రామాలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరేలా చూడాలని, ప్రతి గ్రామంలో అందుబాటులో ఉన్న వనరులు, వ్యవసాయ అవసరాలు, నీటి వనరులు, రహదారుల పరిస్థితులను పరిశీలించి ప్రాధాన్యత క్రమంలో పనుల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు.

గ్రామపంచాయతీల వారీగా పనుల గుర్తింపు, కూలీల సమీకరణ, పనుల ప్రారంభం, అమలు తీరును సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ప్రతిరోజూ కూలీలకు ఉపాధి కల్పించే బాధ్యత అధికారులపై ఉందని, ఈ విషయంలో సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశించారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించడంతో పాటు వ్యవసాయ రంగానికి అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, నీటి వనరులను సంరక్షించడం, రైతుల జీవనోపాధిని మెరుగుపరచడం లక్ష్యంగా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్,అక్షిత న్యూస్: ప్రజా ప్రభుత్వ సహకారంతో తెలంగాణ రాష్ట్ర రైతులు వ్యవసాయ రంగంలో అద్భుతమైన ప్రగతి సాధిస్తూ, దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్తున్నారని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నగరంలోని మార్కెట్ యార్డులో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఒకప్పుడు వ్యవసాయం రైతుల పాలిట రోదనగా ఉండేదని, నేడు రైతుల కష్టానికి తగిన ఫలితం అందిస్తూ వ్యవసాయాన్ని పండుగగా మార్చేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను తగ్గించి, వారిని రుణభారం నుంచి విముక్తి చేయాలనే లక్ష్యంతో అర్హులైన రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతులు సన్న వడ్లు సాగు చేస్తే క్వింటాలుకు అదనంగా రూ.500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు. రైతులకు అధిక ఆదాయం, మెరుగైన లాభాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, వారి శ్రమకు తగిన గుర్తింపు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినప్పుడు వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. రైతులకు అధిక లాభాలు అందించడంతో పాటు, పేద ప్రజలకు కడుపునిండా నాణ్యమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో రేషన్ కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఆరు కిలోల సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతు సంక్షేమం, పేదల ఆకలి తీర్చడం అనే రెండు ప్రధాన లక్ష్యాలతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటకు ప్రోత్సాహం అందిస్తూ, పేదలకు నాణ్యమైన ఆహారం అందించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తెలంగాణను వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధి చేయడంతో పాటు రైతులకు ఆర్థిక భరోసా కల్పించడం, ప్రతి పేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించడం ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు ప్రశాంత్, రమేష్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ యాదవ్, పీర్ మహ్మద్ సాధిక్, మార్కెట్ యార్డు కార్యదర్శి అనిత తదితరులు పాల్గొన్నారు.

రైలాపూర్ రైతు వేదికలో పీఎం కిసాన్ ఉత్సవ్ దివస్ కార్యక్రమం

మేడ్చల్, అక్షిత ప్రతినిధి: ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో ఆగస్టు 2026 నుంచి నవంబర్ 2026 కాలానికి గాను 24వ విడత నిధుల కార్యక్రమం గుజరాత్‌లోని బనస్కాంత నుంచి ప్రధానమంత్రి మోదీ విడుదల చేసిన సందర్భంగా రైలాపూర్ రైతు వేదికలో పీఎం కిసాన్ ఉత్సవ్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు అందుతున్న ఆర్థిక సహాయం, వ్యవసాయ పెట్టుబడి అవసరాలకు కలుగుతున్న ప్రయోజనాలు, రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కొండం ఆంజనేయులు, రైలాపూర్, గిర్మాపూర్ ఉప సర్పంచ్‌లు మెట్టు పెంటా రెడ్డి, బొక్క రఘుపతి రెడ్డి, రైతులు సత్తి రెడ్డి, నర్సింహా రెడ్డి, ధర్మారెడ్డి, రఘురామ్ రెడ్డి, మోహన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, వ్యవసాయ అధికారి మాధవరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి నీరజ, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

కేవైసీఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బల్గూరి ఉపేందర్ ఏకగ్రీవ ఎన్నిక

రామన్నపేట అక్షిత ప్రతినిధి: కేవైసీఎస్ రామన్న పేట మండల వర్కింగ్ ప్రెసి డెంట్‌గా బల్గూరి ఉపేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉపేందర్ పేరును సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఈ సందర్భంగా పలువురు సంఘం నాయకులు, సభ్యులు మాట్లాడుతూ బల్గూరి ఉపేందర్ నాయకత్వంలో కేవైసీఎస్ సంఘం మండల స్థాయిలో మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన సంఘం నాయకులకు, సభ్యులకు ఉపేందర్ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని సంఘం సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సంఘం అభివృద్ధికి అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని ఉపేందర్ తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పారిశుద్ధ్య పనులు

చేర్యాల అక్షిత ప్రతినిధి: భారత ప్రభుత్వం మహిళా మరియు శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ వారి సూచనల మేరకు, సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం చేర్యాల పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులతో పారిశుద్ధ్య పనులను, ప్రోగ్రాం 6.0 లో భాగంగా శానిటేషన్ ఇబ్బందితో శానిటేషన్ పనులను చేయించడం జరిగింది. ఈ సందర్భంగా చురుకుగా శానిటేషన్ ఇబ్బంది ఐదుగురి కి, మున్సిపల్ కమిషనర్ అభిలాష్, కౌన్సిలర్లతో కలిసి సిబ్బందికి సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, సబ్ రిజిస్టర్ అధికారి మనోహర్, కౌన్సిలర్లు కమలాపురం గీతాంజలి, కొమ్ము రాజేశ్వరి, నిమ్మ సుప్రజ, సిడిపిఓ రమాదేవి,సూపర్వైజర్లు నాగమణి, పావని, అంగన్వాడీ టీచర్లు, సబ్ రిజిస్టర్ మరియు మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంపై మూడు గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభలు

జల సంరక్షణ పనులపై ప్రజలకు అవగాహన కల్పించిన అధికారులు

రామన్నపేట, అక్షిత ప్రతినిధి: ఎల్‌నినో ప్రభావం కారణంగా రాబోయే రోజుల్లో ఏర్పడే కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రామన్నపేట మండలంలోని కక్కిరేణి, ఎన్నారం, కుంకుడుపాముల గ్రామాల్లో గురువారం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొని ఎల్ నినో ప్రభావం, భవిష్యత్తులో ఎదురయ్యే నీటి కొరత, కరువు పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించారు.రాబోయే రోజుల్లో గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు. వి బి – జి రామ్ జి పథకం ద్వారా చేపట్టాల్సిన జల సంరక్షణ పనులు, నీటి నిల్వలు పెంచుకోవడం, వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూగర్భ జలాలను సంరక్షించడం వంటి అంశాలను గ్రామస్థులకు వివరించారు. ప్రజలు కూడా జల సంరక్షణ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ గ్రామసభల్లో కక్కిరేణి సర్పంచ్ మధురవేణి, ఎన్నారం సర్పంచ్ జనని, కుంకుడుపాముల సర్పంచ్ సత్తయ్య, ఎంపీడీవో, ఏపీవో వెంకన్నతో పాటు వివిధ శాఖల మండల అధికారులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మియాపూర్ సర్వే నం 100,101 ప్రభుత్వ భూములు పేదలకు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వాలి..

సీపీఐ పార్టీ శేరిలింగంపల్లి ఇంచార్జీ టి రామకృష్ణ డిమాండ్..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి: మియాపూర్ సర్వే నంబర్లు 100, 101కు సంబంధించిన భూములను ప్రభుత్వ భూములుగా గుర్తిస్తూ సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన నేపథ్యంలో, ఆ భూములను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుని పేద ప్రజల సంక్షేమానికి వినియోగించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) డిమాండ్ చేస్తోంది.

హైదరాబాద్ నగరంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వేలాది మంది పేదలు సొంత ఇల్లు లేక, అద్దె ఇళ్లలో ఉంటూ అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఇంటి స్థలాల కోసం, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ భూములు పేదల అవసరాలకు ఉపయోగపడాల్సిందే తప్ప, ప్రైవేటు వ్యక్తుల ప్రయోజనాలకు ఉపయోగపడకూడదు.

సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సుమారు 550 ఎకరాల 39 గుంటల భూమిని ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి. అర్హులైన నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి ఇంటి స్థలాలు కేటాయించడంతో పాటు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించి ఉచితంగా అందించాలి.

ప్రభుత్వం ఎన్నికల సమయంలో పేదలకు ఇచ్చిన ఇళ్ల హామీలను అమలు చేయాలి. భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటూనే, పేదలకు న్యాయంగా దక్కాల్సిన ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణాన్ని ఆలస్యం చేయకుండా చేపట్టాలి.

లేనిపక్షంలో పేద ప్రజలను సమీకరించి సీపీఐ ఆధ్వర్యంలో భూ పోరాటాలు నిర్వహిస్తాం.పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని టి. రామకృష్ణ సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులుసీపీఐ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి తెలిపారు.

ప్రజాపాలనలో భాగంగా ప్రతి డివిజన్‌లో సమగ్ర అభివృద్ధి పనులు..

పోతననగర్‌లో రూ.1.50 కోట్లతో అంతర్గత రహదారులు, సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని

కాజిపేట్, అక్షిత ప్రతినిధి : ప్రజా పాలనలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.

11వ డివిజన్ పరిధిలోని పోతననగర్‌లో సుమారు రూ.1.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత రహదారులు, సైడ్ డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పోతననగర్ ప్రాంతంలో గత నాలుగు దశాబ్దాలుగా రహదారుల సమస్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు. గతంలో డాంబర్ రోడ్లు నిర్మించినప్పటికీ ప్రతి వర్షాకాలంలో రోడ్లు దెబ్బతినడం, తిరిగి మరమ్మతులు చేయడం పరిపాటిగా మారిందన్నారు. ముఖ్యంగా భారీ వాహనాలు నిరంతరం రాకపోకలు సాగించే ఈ రహదారిపై తరచూ సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు వివరించారు.

నాణ్యమైన సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, మురుగునీరు రోడ్లపైకి రాకుండా సైడ్ డ్రైనేజీలకు గ్రిల్స్ ఏర్పాటు చేయడం వంటి పనులు చేపడుతున్నామని తెలిపారు. రహదారులు, డ్రైనేజీల నిర్మాణం సమన్వయంతో జరిగితేనే ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడతామని, ప్రతి డివిజన్‌ను ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ గుండు సుధారాణి, మాజీ ఎమ్మెల్సీ పుల్ల పద్మ, డివిజన్ ఇంచార్జ్ బోడ డిన్న,మాజీ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్,డివిజన్ అధ్యక్షులు సమద్,మాజీ అధ్యక్షులు సంగీత్,గోల్కొండ సాంబయ్య,బొమ్మ సురేష్,పూర్ణ,క్రాంతి,రోషన్ తదితరులు పాల్గొన్నారు

ఎల్‌నినో ప్రభావాన్ని సమిష్టిగా ఎదుర్కొందాం

ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో రూ. 85 లక్షలు తాగునీటి అవసరాలకు కేటాయింపు...

చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్

మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్

చౌటుప్పల్/ అక్షిత న్యూస్: చౌటుప్పల్ పురపాలక సంఘం కౌన్సిల్ సాధారణ సమావేశంను చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అధ్యక్షతన కౌన్సిల్ హాల్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్ పర్సన్ ముగుదాల పావని రమేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్ లు పాల్గొని మాట్లాడుతూ...

రానున్న ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో పట్టణంలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు కౌన్సిల్ రూ. 85 లక్షలు కేటాయించేందుకు ఆమోదం తెలిపిందన్నారు . ఇందులో భాగంగా కొత్త బోర్లు, మోటార్లు, పైప్‌లైన్ల ఏర్పాటు, ప్రైవేటు బోర్ల లీజు మరియు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే వివిధ వార్డులలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టుల నిర్మాణం, ఊర చెరువు పూడికతీత తదితర అభివృద్ధి పనులకు రూ. 1.06 కోట్లకు పైగా, మున్సిపల్ కార్యాలయ సాధారణ పరిపాలన, నిర్వహణ మరియు ఇతర అవసరాలకు రూ. 28.27 లక్షల నిధులకు కలిపి మొత్తం రూ. 2.28 కోట్లకు కౌన్సిల్ ఆమోదం తెలిపిన్నట్లు తెలిపారు. శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, రాబోయే వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం, చౌటుప్పల్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా కౌన్సిల్ ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోషిక వినయ్ కుమార్ , కౌన్సిలర్లు కోసనం రాకేష్ రెడ్డి, పాలేపల్లి లక్ష్మి, పల్లె లావణ్య, ఉడుతల యాదయ్య, కొయ్యడ శేఖర్, ఆరె శైలజ, కాసర్ల మంజుల, బట్టి గాలయ్య,దేవి రమ్య,పాక చిరంజీవి, బత్తుల వాణి, ఉడుగు జ్యోతి, గడ్డం ఇందిర, బత్తుల జయమ్మ, చింతల ఉమామహేశ్వరి,బుడ్డ సురేష్, పిల్లలమర్రి మధుసూదన్, హన్ను మహమ్మద్, కో–ఆప్షన్ సభ్యులు పస్తం గంగారాములు, సందగట్ల విజయ,షేక్ సబీనా. హాజరైన వివిధ శాఖల అధికారులు డాక్టర్ డి. చంద్రశేఖర్ , ఎం. గోవర్ధన్, బి. నవీన్,జి.శ్రీలక్ష్మి ,ఈ . గురువారావు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గడ్డంపల్లి పాఠశాలలో విద్యార్థులకు ఐడీ కార్డుల పంపిణీ

విద్యార్థుల భవిష్యత్తు కోసం ముందుకొచ్చిన దాత సురేందర్ రెడ్డి దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు

గడ్డంపల్లి గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్

నాగర్ కర్నూల్ , అక్షిత ప్రతినిధి: తెలకపల్లి మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐడీ కార్డులను అందజేసిన దాత శ్రీ సురేందర్ రెడ్డికి, వారి సతీమణికి పాఠశాల బృందం, విద్యార్థుల తరపున మరియు గడ్డంపల్లి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

విద్యార్థుల విద్యాభివృద్ధికి, వారి భవిష్యత్తుకు ఉపయోగపడే ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయం. సమాజంలో విద్యకు ప్రాధాన్యతనిస్తూ, విద్యార్థులను ప్రోత్సహించేందుకు ముందుకు రావడం గొప్ప విషయం.

ఈ సందర్భంగా గడ్డంపల్లి గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్ మాట్లాడుతూ, విద్యార్థుల అభివృద్ధి కోసం సహకారం అందిస్తున్న దాత సురేందర్ రెడ్డి దంపతులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులందరూ కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

గ్రామంలో విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అందరం కలిసి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడే ప్రతి మంచి ప్రయత్నానికి మా సంపూర్ణ సహకారం ఉంటుంది. మరోసారి సురేందర్ రెడ్డి కి, వారి సతీమణికి హృదయపూర్వక ధన్యవాదాలు మరియు ప్రత్యేక అభినందనలు.